వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, సిబ్బంది

మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్‌గా వంశీకృష్ణ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5: మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్‌గా బి.వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి సర్కిల్ ఉప కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఎ.రమేశ్ అక్టోబర్ 30న ఉద్యోగ విరమణ చేయగా..అతని స్థానంలో కూకట్‌పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణయ్యకు మూసాపేట సర్కిల్ ఉప కమిషన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, మంగళవారం సర్కిల్ ఉప కమిషనర్‌గా నియమితులైన బి.వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గ్రేడ్-1 ఆఫీసర్ అయిన వంశీకృష్ణ గతంలో ఖైరతాబాద్ సర్కిల్ ఉప కమిషనర్‌గా, నిజాంపేట మున్సిపల్ కమిషనర్‌గా, చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్‌గా బాధ్యతలు నిర్వరించారు. డీసీగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణకు సర్కిల్ పరిధిలో పనిచేసే రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, ఇంజినీరింగ్‌తో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి ముందు పార్క్‌చేసిన బైక్‌లు చోరీ

గచ్చిబౌలి పీఎస్ పరిధిలో ఘటన

శేరిలింగంపల్లి, నవంబర్ 5:ఇంటి ముందు పార్కు చేసి ఉన్న రెండు ద్విచక్రవాహనాలను ఇద్దరు దుండగులు చోరీ చేసి ఉడాయించిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. హెచ్‌సీయూ బస్‌డిపో ఎదురుగా ఉన్న సుదర్శన్‌నగర్ కాలనీలో మంగళవారం తెల్లవారుజామున తలకు హెల్మెట్ ధరించి ఒకరు, ముసుగు ధరించిన మరో కరు నడుచుకుంటూ వచ్చి ఇంటి ముందు పార్క్‌చేసి ఉన్న రాయల్ ఇన్‌ఫీల్డ్, యమహా బైక్‌లను చోరీ చేసి పరారయ్యారు. నిందితులు చోరీ చేసిన వాహనాలతో ఉడాయిస్తున్న దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి. సీసీటీవీ ఫుటేజీలో నిందితుల ముఖాలు గుర్తుపట్టలేకుండా ఉన్నాయి. బాధితులు ఉదయ్‌సాయి రెడ్డి, రమాకాంత్‌ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. కాలనీ పరిసర ప్రాంతాల్లోని అన్ని ప్రధాన సీసీటీవీ ఫుటేజీలను గచ్చిబౌలి పోలీసులు పరిశీలిస్తున్నారు.

బాలానగర్‌లో మహిళ ఆత్మహత్య

బాలానగర్, నవంబర్ 5: కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురైన ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన బాలాగనర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ నర్సింహరాజు తెలిపిన ప్రకారం.. బాలానగర్ దామోదరం సంజీవయ్యకాలనీలో నివాస ముండే పుష్పలత(39) ఈఎస్ఐ దావఖానలో హౌస్‌కీపింగ్ డ్యూటీ చేస్తుంది. కాగా, భార్యాభర్త ఈ మధ్య గొడవలు జరుగుతున్నాయి. చిన్న కుమారుడు సరిగా చదవడంలేదని మనస్థాపానికి గురైన పుష్పలత ఇంట్లో ఉరేసుకొని ఆత్మ హత్యకు పాల్పడింది. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రాజీవ్‌గృహకల్పలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

దుండిగల్, నవంబర్ 5: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 33వ డివిజన్ పరిధి, రాజీవ్ గృహకల్ప సముదాయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, పంగా శ్రీనివాసరావు, మామిళ్లపల్లి శ్రీనివాసరావు, వర్మ రాజు, బాలకృష్ణ, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

సాబేర్‌అలీని అభినందించిన కార్పొరేటర్లు

దుండిగల్,నవంబర్5:నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సాబేర్ అలీని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి మంగళవారం పలువురు కార్పొరేటర్లతో కలిసి మున్సిపల్ ప్రగతినగర్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీని సత్కరిస్తున్న కార్పొరేటర్లు, నేతలు

వక్ఫ్‌బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్లు ఆపొద్దు

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 5: ప్రజలను ఇబ్బందిపెట్టేలా వక్ఫ్‌బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం సరికాదని ఎమ్మెల్యే వివేకానంద్ అధికారులకు సూచించారు. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ అశోక్, పద్మానగర్‌ఫేజ్, గణేష్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులతో మంగళవారం పేట్‌బషీరాబాద్ క్యాంపు ఆఫీసులో సమావేశం జరిపారు. సమస్యపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఆర్, డీఐజీలతో ఫోన్లో మాట్లాడారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు కూడబెట్టిన సొమ్ముతో కొన్న ఆస్తుల నమోదు ఆగిపోతే ఆర్థికంగా నష్టపోతారని వివరించారు. స్థలాలు, ఇండ్ల రిజిస్ట్రేషన్లు తిరిగి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సత్తిరెడ్డి, దుర్గారావు, సత్యం, సతీశ్‌రెడ్డి, రామారావు, వెంకన్న, అప్పారావు, ప్రసాద్, ప్రకాశ్ పాల్గొన్నారు.

అధికారులు, నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కేఎం పాండు చిరస్మరణీయులు

సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసిన కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కేఎం. పాండు పేరు చిరస్థాయిగా నిలుస్తుందని పలువురు కొనియాడారు. చింతల్ ప్రధాన రహదారిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు దేశ ప్రయోజనాలు గొప్పవని జాతీయ రక్షణ నిధికి విరాళాలిచ్చారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పలు డివిజన్ల నేతలు, కేఎం.పాండు అభిమానులు పాల్గొన్నారు.

కేఎం.పాండు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

మాజీ మంత్రులను కలిసిన కార్పొరేటర్లు

మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్), తన్నీరు హరీశ్‌రావులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్‌కు చెందిన జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ(సూరారం డివిజన్), కొలుకుల జగన్(జగద్గిరిగుట్ట)తోపాటు మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. *–దుండిగల్, నవంబర్ 5*

అక్రమ నిర్మాణంపై జడ్సీకి కాలనీవాసుల ఫిర్యాదు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5: కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీ-ఫేజ్-2లోని ఎంఐజీ 96లో జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. కాలనీలోని ఎంఐజీ 96 ప్లాట్‌లో గ్రౌండ్ ప్లస్ నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం(జీ ప్లస్-4)కు జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొందారని, భవన నిర్మాణ పనులు ప్రారంభించిన బిల్డర్ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన సమయంలోనే పక్కన ఉన్న ఇండ్లకు చెందిన ప్రహరీ కూల్చారని, దీనిపై ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించలేదన్నారు. తాజాగా, ఆ నిర్మాణదారుడు రోడ్డుపైకి భవనానికి చెందిన ఫిల్లర్స్ వేశాడని, నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ కూడా వదలలేదని తెలిపారు. రోడ్డుపై ఫిల్లర్స్ వేయడంపై కాలనీ ప్రజలు అభ్యంతరం చెబితే సదరు బిల్డర్ పట్టించుకోవడం లేదని, పగలు పనులు చేయకుండా రాత్రివేళలో పనులు చేస్తున్నారన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేయడం వల్ల భవిష్యత్‌లో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు ఉంటాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకునేలా సర్కిల్ ఉప కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

మిత్రహిల్స్ పార్కును సందర్శించిన అధికారులు

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ పార్కును హెచ్ఎండీఈ ఇంజినీర్ రజిత మంగళవారం సందర్శించారు. పార్కు నిర్వహణకు నోచుకోక విష సర్పాలు సంచరిస్తూ నెలకొన్న పరిస్థితితో పాటు సుందరీకరించాలని ఇటీవల ఎంపీ కొండా లేఖను బీజేపీ నేతలు హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌కు విన్నవించిన నేపథ్యంలో అధికారి సందర్శించారు. పార్కు పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని, సుందరీకరించి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇంజినీర్ రజిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బొల్లేపల్లి సీతారామరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు. *– మియాపూర్, నవంబర్ 5*

ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేయాలి

మియాపూర్, నవంబర్ 5: ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్కిల్ వ్యాప్తంగా ఇంటింటి సర్వేను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పొరపాట్లకు తావు లేకుండా ప్రతిఒక్కరి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈనెల 6నుంచి 20వ తేదీ వరకు చేపట్టనున్న సర్వే బృందాలకు ఇక్కడి చందానగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలోని కల్యాణ మంటపంలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు మంగళవారం మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ వరకు తొలుత ఇంటింటికి స్టిక్కరు అంటించాలని, తదుపరి ఇండ్ల వద్దకు వెళ్లి నిర్ధారిత ప్రొఫార్మాలో వివరాలను నమోదు చేయాలని సూచించారు. వివరాలను పక్కాగా సేకరించాలని, ఎటువంటి జీరాక్స్ ప్రతులను తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షకులు పక్కాగా పరిశీలించాలని, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీసీ మోహన్‌రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

సర్వే సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీలో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శిల్పా ఎవెన్యూ కాలనీలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. కాలనీలో పెండింగ్ పనులను పరిశీలించడంతోపాటు స్థానికంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈ సాయిప్రసాద్, జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, పుల్లారావు స్థానిక నేతలు ప్రభాకర్, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5*

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్,నవంబర్4: ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత,దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు.మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,వివిధ కాలనీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శంభీపూర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ,తమ కాలనీ/బస్తీలలోని సమస్యలను వివరించడంతో పాటు పరిష్కరించాలని,అలాగే మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదే విధంగా దుండిగల్‌లో కుమ్మరి కులస్థులకు వైకుంఠధామం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతిప్రతం అందజేశారు. మల్లంపేట్‌లో సీసీ రోడ్డు నిర్మించాలని పలువురు కోరారు. దుండిగల్ గీత పారిశ్రామిక సహకార సంఘం(గౌడ సంఘం)వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు శంభీపూర్‌కృష్ణ సానుకూలంగా స్పందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేసి,ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

క్రీడా శాఖ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి

విక్టర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జితేందర్‌రెడ్డి, రెజీనా, అశ్వినీ పొన్నప్ప, ప్రణయ్

కొండాపూర్, నవంబర్ 5: జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసేలా అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణనందించే దిశగా తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర క్రీడా శాఖ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విక్టర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, బ్యాడ్మింటన్ క్రీడాకారులు అశ్వినీ పొన్నప్ప, ప్రణయ్, సినీ నటి రెజినా కసాండ్రాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణనందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో రాష్ట్ర క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించేలా క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం సీఎం సహాయ నిధి

మియాపూర్, నవంబర్ 5: ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సీఎం సహాయ నిధి పథకం ఆదుకుంటున్నదని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. నిరుపేదలు సైతం ఈ సాయంతో ఎంతో భరోసాగా జీవిస్తున్నారన్నారు. హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేటకు చెందిన నీలిమకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి పథకం ద్వారా రూ.5లక్షల ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాలను కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి గాంధీ మంగళవారం తన నివాసంలో బాధిత కుటుంబానికి అందించారు. ఆయన మాట్లాడుతూ..ఈ పథకం తన నిరంతర సేవల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య భరోసాగా నిలుస్తున్నదని తెలిపారు.

సీఎం సహాయనిధి పత్రాన్ని అందిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

–తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుల గణన సమీక్ష సమావేశానికి హాజరవుతున్న రాహుల్ గాంధీకి స్వాగతం పలికేందుకు పీఏసీ చైర్మన్ గాంధీ నియోజకవర్గ పార్టీ శ్రేణులు,ప్రజాప్రతినిధులతో కలిసి తన నివాసం వద్ద నుంచి తరలివెళ్లారు.

జైలుకెళ్లొచ్చినా .. బుద్ధి మారలేదు

2.3 కేజీల గంజాయి స్వాధీనం

మూసాపేట, నవంబర్ 5: గంజా కేసులో 8 నెలలు జైలు శిక్ష అనుభవించినా.. ఓ నేరస్తుడి బుద్ధిమారలేదు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి రవాణ చేస్తూ పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి 2.3 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన గూడెపు రాజు(51) సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకువచ్చి కూకట్‌పల్లి జూనియర్ కాలేజీ సమీపంలో విక్రయిస్తున్నాడని పక్కా సమాచారంతో స్థానిక పోలీసులు అక్కడ సోదాలు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న రాజును అదుపులోకి తీసుకుని విచారించగా.. అతడి వద్ద 2.3 కేజీల గంజాయి లభ్యమైంది. ఆ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో నిందితుడు జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో పట్టుబడి 8 నెలలు జైలు శిక్ష అనుభవించి 3నెలల కిందట విడుదలైనట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

అశ్విని(ఫైల్)

మూసాపేట, నవంబర్ 5: కడుపు నొప్పి భరించలేక ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మదనపల్లి పరిధి గుర్రంకొండకు చెందిన వేణుగోపాల్, అశ్విని(24) దంపతులకు నాలుగు ఏండ్ల కిందట వివాహం కాగా, రెండేళ్ల బాబు ఉన్నాడు. కూకట్‌పల్లి దేవినగర్‌లో నివాసం ఉంటున్నారు. అశ్వినికి తరుచూ కడుపు నొప్పి వస్తుండేది. మంగళవారం భరించలేని కడుపు నొప్పి రావడంతో ఇంట్లో ఎవరూ లేని లేకపోవడంతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కార్మికుల ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలి

కార్మిక యూనియన్ అధ్యక్షుడు నాగరాజు

జీడిమెట్ల, నవంబర్ 5: కార్మికుల ఉద్యోగ విరమణ వయస్సు 55 నుంచి 58 ఏండ్లకు పెంచాలని కార్మిక యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు డిమాండ్ చేశారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో థర్మో కేబుల్ కంపెనీలో మేనేజ్‌మెంట్, యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఉద్యోగులకు ఉద్యోగ విరమణ 60 ఏండ్లకు పెంచడం జరిగిందన్నారు. థర్మో కేబుల్ యజమాన్యం కార్మికుల ఉద్యోగ విరమణ వయస్సు 55 ఏండ్ల పదవీ విరమణ చేయడంతో కార్మికులు 3 ఏండ్లకు లేదన్నారు. పది రోజుల్లో ఉద్యోగ విరమణ వయస్సు 58 సంవత్సరాలకు పెంచకపోతే తెలంగాణ రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి చట్టపరంగా రావాల్సిన ఉద్యోగ విరమణ 58 సంవత్సరాలు సాధించుకుంటామని, అక్కడ కూడా న్యాయం జరగని పక్షంలో హై కోర్టుకు వెళ్తామని యజమాన్యాన్ని హెచ్చరించారు. చాలీచాలనీ జీతాలతో ఇబ్బందులకు గురవుతున్న కార్మికుల జీవితాలతో కంపెనీ యజమాన్యం చెలగాటమడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో థర్మో కేబుల్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, హెచ్‌ఆర్ రిషి కుమార్, జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు

సర్వీసు కోల్పోవడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఉద్యోగ విరమణ 58 ఏండ్లకు పెంచాలని యజమాన్యాన్ని కోరారు. పలు మార్లు కమిషనర్ కార్యాలయంలో చర్చలు జరిగిన యజమాన్యం మొండి వైఖరి వీడటం

ఘనంగా ప్రగతి కళాశాల ఫ్రెషర్స్ డే

కేపీహెచ్‌బీలోని ప్రగతి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే గాజులరామారంలోని సత్యగౌరి కన్వెన్షన్‌లో మంగళవారం వైభవంగా జరిగాయి. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ సంకినేని శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేసినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని సూచించారు. తమ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ మార్కులతో ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం కార్యక్రమానికే హైలెట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్యాషన్ పరేడ్ నిర్వహించారు. డైరెక్టర్లు రంగారావు, విజయాదేవి,ఇందిర,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. *– దుండిగల్, నవంబర్ 5*

బాలానగర్ లయన్స్ క్లబ్ కంటి దవాఖాన సేవలు అభినందనీయం

వైద్యఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ

బాలానగర్, నవంబర్ 5 : బాలానగర్ లయన్స్ క్లబ్ కంటి దవాఖాన సేవలు అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం బాలానగర్ లయన్స్‌క్లబ్‌లో నూతన భవన నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ప్రతినిధులు లయన్స్ విస్తరణ కోసం స్థలం కేటాయించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాలానగర్ వినాయక్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస సదుపాయాలు కరువయ్యాయని, ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్య కేంద్రానికి ప్రజలు సరిగ్గా రావడంలేదని ఆయా సమస్యను పరిష్కరించాలని మంత్రికి కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బాలానగర్‌లో కొనసాగుతున్న లయన్స్ క్లబ్ కంటి దవాఖాన గత కొన్నేండ్లుగా అందిస్తున్న సేవలతో ఎంతో మంది నిరుపేదలు లబ్ధిపొందారని సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేదలకు డయాలసిస్ సేవలు అందించే సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆకాంక్షిస్తుండటం శుభదాయకం అన్నారు. నిరుపేదలకు అండగా నిలువడం కోసం లయన్స్‌క్లబ్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. నూతన భవన నిర్మాణం అనంతరం డయాలసిస్ సేవలు అందుబాటులోకి వస్తుండటం సంతోషదాయకం అన్నారు. బాలానగర్ ప్రాంతంలో డయాలసిస్ సేవలు లయన్స్ క్లబ్ ద్వారా అందుబాటులోకి వస్తుండటం నిరుపేదలకు వరం అన్నారు. లయన్స్ క్లబ్‌కు స్థలం కేటాయింపు విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిదులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

నాగదేవతకు పూజలు

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో మంగళవారం నాగుల చవితి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డివిజన్ పరిధిలోని వి.రామారావునగర్ నాగదేవత ఆలయంలో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పూలు, పండ్లతో పుట్టలోపాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. *– అల్లాపూర్, నవంబర్ 5*

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5: కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ డివిజన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విజయ్‌ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీలోని బ్రాండ్ ఫ్యాక్టరీ వెనుకాల, కాలనీ 3వ ఫేజ్‌లోని బతుకమ్మకుంట, దోభీఘాట్, రమ్యాగ్రౌండ్, చైతన్య పుడ్‌కోర్టు, మల్లారెడ్డి డీటీఆర్, ఎంఐజీ, ఎల్ఐజీ ప్లాట్స్, వినాయక టెంపుల్, కన్యకపరమేశ్వరి దేవాలయం, ఇండివిజువల్ ఎల్ఐజీలు, భువనవిజయం గ్రౌండ్, చర్చి పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం రూ